

అర్జీలను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, డేవిడ్

# ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, డేవిడ్**

మహబూబాబాద్, జూలై 15: ప్రజావాణిలో ప్రజలు అందించిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, ఎం డేవిడ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ అర్జీలను అందించగా, అదనపు కలెక్టర్లు స్వీకరించి అనంతరం మాట్లాడారు. ప్రజల సమస్యలను తీర్చాల్సిన బాధ్యత మండల స్థాయి అధికారులపై ఉందన్నారు. ఎలాంటి సమస్య ఉన్నా కలెక్టర్‌కు నివేదిక పంపించి పరిష్కరించేందుకు మార్గం చూపించాలని సూచించారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన 58, డీఆర్డీఏ 13, విద్యుత్‌శాఖ 10, మున్సిపల్‌శాఖ 10, పోలీస్‌శాఖకు సంబంధించి 2, ఇలా వివిధ విభాగాలకు చెందిన మొత్తం 125 అర్జీలు వచ్చాయని, వీటిని ఆయా శాఖల అధికారులు పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో నర్మద, సీపీవో సుబ్బారావు, డీఈవో రామారావు, అధికారులు పాల్గొన్నారు.

# వరినాట్లు షురూ..



నర్సింహులపేట, జూలై 15: వర్షాలు పడక వరుణుడి కరుణ కోసం అనేక మంది రైతులు ఎదురు చూస్తుండగా, బావులు, బోర్లు, ఆకేరు వాగుపై ఆధారపడిన కొందరు రైతులు వరినాట్లు ప్రారంభించారు. చిరు జల్లులు పడుతుండడంతో పత్తి చేనుల్లో పాటు చేస్తూ, పత్తిలో కలుపు తీయిస్తూ, పొలంలో నాటు వేయిస్తూ రైతులు బిజీగా ఉన్నారు. గతేడాది ఈ సమయంలో భారీ వర్షం కురిసి ఒకేరోజు అన్ని గ్రామాల్లో చెరువులు, కుంటలు మత్తళ్లు పోశాయని, ఈ ఏడాది వ్యవసాయం కష్టంగా మారిందని పేర్కొంటున్నారు. ఇప్పటి వరకు రైతుభరోసా సైతం రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తొమ్మిదేళ్లుగా సాగు నీటికి, కరెంట్‌కు, పంట పెట్టుబడికి, పంట అమ్మకంలో ఎలాంటి ఇబ్బంది లేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నీ ఇబ్బందులతో వస్తున్నాయని వాపోతున్నారు.

వరినాట్లు వేస్తున్న కూలీలు,(ఇన్‌సెట్) పత్తిలో పాటు చేస్తున్న రైతు, కలుపు తీస్తున్న కూలీలు

## ఎర్రబెల్లిపై తప్పుడు ప్రచారం చేసిన వారిపై
# కఠిన చర్యలు తీసుకోవాలి

పెద్దవంగర, జూలై 15: మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వర్ రవికుమార్, కాంగ్రెస్ యూత్ నాయకుడు ధరావత్ రాజేశ్‌నాయక్ అసత్య ప్రచారం చేయడాన్ని బీఆర్‌ఎస్ యూత్ నాయకులు ఖండించారు. వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం పెద్దవంగర పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దయాకర్‌రావుపై వ్యక్తిగత విమర్శలు చేసిన వారిపై ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యూత్ నాయకుడు కాసాని హరీశ్‌యాదవ్, పార్టీ యూత్ సోషల్ మీడియా అధ్యక్షుడు రామ్మూర్తియాదవ్, యూత్ నాయకులు యాకన్నయాదవ్, సతీశ్‌యాదవ్, వెంకటేశ్, కార్తీక్‌యాదవ్ పాల్గొన్నారు.



పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న బీఆర్‌ఎస్ యూత్ నాయకులు

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి సన్మానం



మంత్రి శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న కార్యకర్తలు, పక్కన విప్ రాంచంద్రూనాయక్

దంతాలపల్లి, జూలై 15: రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ మండల కార్యకర్తలు, నాయకులు సన్మానించారు. సోమవారం ఖమ్మం నుంచి వరంగల్‌కు వెళ్తున్న మంత్రి దంతాలపల్లి అంబేద్కర్ సెంటర్‌లో కొద్దిసేపు ఆగి కార్యకర్తలతో కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాలతో సన్మానించారు. డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోత్ రామ్‌చంద్రూనాయక్, పార్టీ మండల అధ్యక్షుడు భట్టునాయక్, పీఏసీఎస్ చైర్మన్ సంపెట రాము, నాయకులు సతీశ్, యాకన్న, గిర్వాణి, అర్జున్, శ్రీనివాస్‌రెడ్డి, రవి పాల్గొన్నారు.

**మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ**

దంతాలపల్లి: మండలంలోని బీరిశెట్టిగూడేనికి చెందిన పగిడ్డి కుమార్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. భార్య మంజుల, కూతురు అంజలి, బంధువు అక్షయకు తీవ్ర గాయాలై దవాఖానలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ సోమవారం బాధితులను పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు.



ప్రైవేట్ దవాఖానలో తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో కళావతీబాయి

# వైద్యారోగ్య శాఖ నిబంధనలు పాటించాలి

- ఉల్లంఘిస్తే సదరు దవాఖానలపై కఠిన చర్యలు
- డీఎంహెచ్‌వో కళావతీబాయి

మహబూబాబాద్, జూలై 15: ప్రైవేట్ దవాఖానల నిర్వాహకులు వైద్యారోగ్య శాఖ నిబంధనలను తప్పక పాటించాలని, లేకపోతే కఠిన చర్యలు తప్పవని డీఎంహెచ్‌వో బీ కళావతీబాయి హెచ్చరించారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ వీరూస్ ఏవీ డయాగ్నోస్టిక్ సెంటర్, సురక్ష హాస్పిటల్, ధరణి సూపర్ స్పెషాలిటీ దవాఖానల్లో ఆమె తనిఖీ చేశారు. సురక్ష హాస్పిటల్‌ను పరిశీలించి బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సర్టిఫికెట్ గడువు ముగిసినట్లు గుర్తించారు. అదే విధంగా తనిఖీ చేసి పీసీపీఎన్‌డీటీ యాక్టు ప్రకారం నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ.. ప్రతి దవాఖాన మేనేజ్‌మెంట్ రోగులకు కనబడేవిధంగా ధరల పట్టికను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దవాఖానల్లో ఫైర్ సేఫ్టీకి సంబంధించిన పరికరాలను అమర్చుకోవాలని సూచించారు. జిల్లాలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తామని, ఏదైనా లోపాలుంటే వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష, ప్రసాద్, కృష్ణార్జున రావు, మంగమ్మ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి

- మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి
- జిల్లాలో ఘనంగా వనమహోత్సవం

మహబూబాబాద్, జూలై 15: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. వనమహోత్సవంలో భాగంగా సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో కమిషనర్ నోముల రవీందర్‌యాదవ్, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్నతో కలిసి మొక్కలను పంపిణీ చేసి అనంతరం మాట్లాడారు. మానవ మనుగడకు, భవిష్యత్ తరాల కోసం మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ప్రతి ఇంటికి పండ్ల మొక్కలను మున్సిపల్ అధికారులు, సిబ్బంది అందిస్తారని వాటిని నాటాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలరు డౌలాగర్ స్వాతీశంకర్, హెల్త్ అసిస్టెంట్ లత, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ క్రాంతి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**మొక్కలతోనే మానవ మనుగడ**

కురవి: మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని సూధనపల్లి ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం ధరావత్ వెంకన్న అన్నారు. సోమవారం పాఠశాలలో ఆయన విద్యార్థులతో కలిసి 20 మొక్కలు నాటారు. ఉపాధ్యాయులు ప్రదీప్, అంజద్‌పాషా, బాల రాజు, సారంగం, శుభ, సరోజ, ప్రగతి విద్యార్థులు పాల్గొన్నారు.



మహబూబాబాద్: మొక్కలు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి



డోర్నకల్: మన్నెగూడెం పాఠశాలలో మొక్కలు నాటుతున్న హెచ్‌ఎం సుధాకర్, విద్యార్థులు

**మన్నెగూడెం జడ్పీహెచ్‌ఎస్‌లో..**

డోర్నకల్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి భవిష్యత్‌ను కాపాడుకోవాలని మన్నెగూడెం జడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం విత్తనాల సుధాకర్ అన్నారు. సోమవారం పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పాఠశాల అవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీమా చెక్కు అందజేత

డోర్నకల్, జూలై 15: శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చెక్కును సోమవారం తోడేళ్లగూడేనికి చెందిన పాలసీదారుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. గ్రామానికి చెందిన చౌడబోయిన లవయ్య ఇన్యూరెన్స్ చేసి అనారోగ్యంతో మృతి చెందగా, నామినీ కృష్ణవేణికి రూ.6,23,250 చెక్కును రీజనల్ మేనేజర్ ఏ సురేశ్, మాజీ సర్పంచ్ పగడాల అంజయ్య అందజేశారు. కార్యక్రమంలో ఇన్సూరెన్స్ డివిజనల్ మేనేజర్ చిరంజీవి, ఖమ్మం బీఎం సురేశ్, యూనిట్ మేనేజర్ నాగరాజు, డీవోలు ఇందిర, ఫణికుమారి, శ్రీకాంత్ పాల్గొన్నారు.



కృష్ణవేణికి బీమా చెక్కు అందిస్తున్న ఆర్‌ఎం సురేశ్, అంజయ్య

## వైద్య సిబ్బందిని నియమించాలి

గార్ల, జూలై 15: మండల కేంద్రంలోని సీహెచ్‌సీలో వైద్య సిబ్బందిని వెంటనే నియమించాలని ఐద్వా ఆధ్వర్యంలో సోమవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైద్య సిబ్బంది లేక రోగులు ఇబ్బంది పడుతున్నారని, జిల్లా అధికారులు స్పందించి వైద్యులను నియమించాని కోరారు. అనంతరం దవాఖాన సూపరింటెండెంట్ వెంకట్రాములుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఐద్వా సభ్యులు కందునూరి కవిత, అలవాల సత్యవతి, మల్లెల నాగమణి, ఉమ తదితరులు పాల్గొన్నారు.



దవాఖాన సూపరింటెండెంట్ వెంకట్రాములుకు వినతిపత్రం అందిస్తున్న ఐద్వా సంఘం సభ్యులు



పోలీస్‌స్టేషన్ ఎదుట రోడ్డుపై ఆందోళన చేస్తున్న మృతుడి కుటుంబ సభ్యులు

# నాగరాజు కుటుంబానికి న్యాయం చేయాలి

**పోలీస్ స్టేషన్ ఎదుట మృతుడి బంధువుల ఆందోళన**

కేసముద్రం, జూలై 15: హత్యకు గురైన నాగరాజు కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ సోమవారం మృతుడి బంధువులు పోలీస్‌స్టేషన్ ఎదుట రహదారిపై ఆందోళన చేశారు. కేసముద్రంలోని చైతన్యనగర్ కాలనీకి చెందిన నాగరాజును అదే కాలనీకి చెందిన నగేశ్ హత్య చేసి పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయిన విషయం తెలిసిందే. ఈ మేరకు నిందితుడిని కఠినంగా శిక్షించాలని కోరారు. మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, గూడూరు సీఐ బాబురావు, ఎస్సై వంశీధర్ మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

## ప్రజా వ్యతిరేక విధానాలపై
# జాతీయస్థాయి పోరాటాలు



సమావేశంలో మాట్లాడుతున్న విజయసారథి

తొర్రూరు, జూలై 15: బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై జాతీయస్థాయిలో పోరాటాలు నిర్వహిస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి బీ విజయసారథి, పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు తమ్మెర విశ్వేశ్వర్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని లయన్స్ భవన్‌లో సైరెడ్డి నర్సింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పార్టీ నిర్మాణ కౌన్సిల్ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీకి ప్రత్యామ్నాయంగా కమ్యూనిస్టు పార్టీలు ఎదుగుతాయని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలపర్చిన అభ్యర్థులను ప్రజలు ఆదరించి గెలిపించి అభివృద్ధికి తోడ్పడాలన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఓమ భిక్షపతి, మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శి పేరబోయిన కిరణ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడడు గణపురం లక్ష్మణ్, డీహెచ్‌పీఎస్ నాయకులు గూడెల్లి ఎల్లయ్య, కోటగిరి యకాంతం, మండపురి శ్యాంసుందర్, బూర్గు యాదగిరి, వెంకన్న, పుల్లయ్య పాల్గొన్నారు.

**కౌన్సిల్ సభను విజయవంతం చేయాలి**

గార్ల: కురవిలో ఈనెల 18న నిర్వహించనున్న సీపీఐ కౌన్సిల్ సభను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి విజయసారథి అన్నారు. సోమవారం మండలంలోని మద్దివంచలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మిక హక్కులను మోదీ ప్రభుత్వం కాలరాస్తోందని, మతతత్వ బీజేపీని తరిమికొట్టాలన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. నాయకులు శ్రీనివాస్, జంపాల వెంకన్న, రమేశ్, భిక్షమయ్య పాల్గొన్నారు.

## గుట్కా ప్యాకెట్లు పట్టివేత

డోర్నకల్, జూలై 15: అక్రమంగా విక్రయిస్తున్న గుట్కా ప్యాకెట్లను డోర్నకల్ పోలీసులు సోమవారం పట్టుకున్నారు. ఎస్సై తిరుపతి కథనం ప్రకారం.. ముల్కలపల్లికి చెందిన ఎన్ ఉపేందర్ రావు కిరాణా షాపులో తనిఖీలు చేయగా గుట్కా ప్యాకెట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారని, వాటి విలువ రూ.15,050 ఉంటుందన్నారు. విచారించగా మహబూబాబాద్‌కు చెందిన దేవశి తేజారాం వద్ద కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారని, ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## అధికారులు సమయపాలన పాటించాలి

మహబూబాబాద్ రూరల్, జూలై 15: జిల్లాలో వివిధ శాఖల్లో పని చేస్తున్న అధికారులు సమయపాలన పాటించాలని లంబాడా హక్కుల పోరాట సమితి(ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు భీమా నాయక్ అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పోకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. సామాన్య ప్రజలు తమ గోడు చెప్పుకోవడానికి వెళ్తే సరైన సమయంలో అధికారులెవరూ ఉండడం లేదని, సమయపాలన పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## కరెంట్‌తో అప్రమత్తంగా ఉండాలి

నర్సింహులపేట, జూలై 15: వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు, ప్రజలు కరెంట్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని ట్రాన్స్‌కో ఏఈ ఆర్ పాండు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయబావులు, బోర్ల వద్ద సర్వీస్ తీగలు నీటికి తగులకుండా చూసుకోవాలని, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్స్, తీగలు ముట్టుకోవద్దని, వర్షం పడుతున్న సమయంలో పిల్లలను గమనిస్తూ ఉండాలన్నారు. చెరువులు, వాగుల్లో కరెంట్‌తో చేపలు పట్టే వారిపై చర్యలు తప్పవన్నారు. సమస్యలుంటే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు.

## ‘కబడ్డీ’లో చాప్లతండా క్రీడాకారుడి ప్రతిభ

డోర్నకల్, జూలై 15: గోవాలో ఇటీవల జరిగిన కబడ్డీ పోటీల్లో రాష్ట్ర జట్టులో డోర్నకల్ మండలం చాప్లతండాకు చెందిన ధరావత్ మల్సూర్ పాల్గొని ప్రతిభ కనబర్చి బెస్ట్ ఆల్ రౌండర్‌గా నిలిచిచారు. గతంలో కూడా జిల్లా, రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో మల్సూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు క్రీడాకారుడు మల్సూర్‌ను అభినందించారు.



బెస్ట్ ఆల్‌రౌండర్ అవార్డు అందుకుంటున్న మల్సూర్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★వరంగల్ హైవేలోని ఆలేరు-కొలనుపాకలో ఓపెన్ ప్లాట్లు మరియు ఫార్మ్‌ల్యాండ్ ప్లాట్లు అమ్మబడును. సాగర్ హైవేలో ఇండస్ట్రియల్ ఏరియాగా అభివృద్ధి చెందుతున్న యాచారంనందు ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ & క్లియర్ టైటిల్. Ph: 7989747927.
NT-325882

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565
MAHABUBABAD
9182777557

**‘నమస్తే తెలంగాణ’ కథనానికి స్పందన**

# కట్టుగూడెంలో వైద్య శిబిరం



జ్వరపీడితుల ఆరోగ్యస్థితి తెలుసుకుంటున్న వైద్యాధికారి సాగర్, సిబ్బంది

బయ్యారం, జూలై 15: మండలంలోని కట్టుగూడెంలో సోమవారం బయ్యారం పీహెచ్‌సీ వైద్యాధికారి సాగర్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది హెల్త్ క్యాంపు నిర్వహించారు. గ్రామంలో పారిశుధ్యం లోపించి ప్రజలు విషజ్వరాల బారిన పడి ఇబ్బంది పడుతుండడంతో నమస్తే తెలంగాణ దినపత్రికలో ‘విజృంభిస్తున్న విషజ్వరాలు’ శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన వైద్య సిబ్బంది వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి జ్వర పీడితులను పరీక్షించారు. ఇంటింటికీ వెళ్లి జ్వరాల బారిన పడిన వారి వివరాలు తెలుసుకొని రక్త నమూనాలు సేకరించారు. అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పంచాయతీ ఆధ్వర్యంలో వీధుల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. పిచ్చిమొక్కలను తొలగించి, మురుగు గుంటల్లో బ్లీచింగ్ చల్లారు. జ్వరాలు అదుపులోకి వచ్చే వరకు ప్రత్యేక శ్రద్ధతో వైద్యసేవలు అందించనున్నట్లు వైద్యాధికారి తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది రామనర్సయ్య, సులోచన పాల్గొన్నారు.

**రామవరంలో వైద్యశిబిరం**

దంతాలపల్లి: మండలంలోని రామవరంలో డాక్టర్ చందు ఆధ్వర్యంలో సోమవారం మెగా వైద్యశిబిరం నిర్వహించారు. 78 మందికి వైద్యపరీక్షలు చేసి మందులు అందించారు. వ్యాధులు సోకకుడా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. హెల్త్ అసిస్టెంట్ చలపతి, ఏఎన్‌ఎం ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ముదిరాజ్‌లను ‘బీసీ ఏ’లో చేర్చాలి

**దంతాలపల్లి, కేసముద్రం తహసీల్దార్ కార్యాలయాల్లో వినతి**



సముద్రం: డీటీ రాములుకు వినతిపత్రం అందజేస్తున్న ముదిరాజ్‌లు

దంతాలపల్లి, జూలై 15: రాష్ట్రంలో అధిక జనాభా గల ముదిరాజ్, తెనుగోళ్లు, ముత్తరాసి కులాలను బీసీడీ నుంచి బీసీ ఏలోకి మార్చాలని కోరారు. సోమవారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ తీసి తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అభయహస్తంలో ఇచ్చిన హామీ ప్రకారం ముదిరాజ్‌లను బీసీ ఏలోకి మార్చాలన్నారు. వెంకన్న, వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, రాములు, నాగేశ్వరరావు, వెంకన్న, మల్లయ్య, మధు, నరేశ్, రామకృష్ణ, యాకసాయిలు, మురళి, సత్యనారాయణ, యాకయ్య, సాయిలు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**కేసముద్రంలో..**

కేసముద్రం: ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి ఏలోకి మార్చాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేశ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వారు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం డీటీకి వినతిపత్రం అందించి మాట్లాడారు. ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్‌కు ఏడాదికి రూ.1000కోట్లు కేటాయించి, 75శాతం సబ్సిడీతో సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. ఉచిత చేపపిల్లల పథకాన్ని కొనసాగించాలని, ముదిరాజ్‌లకు మంత్రి పదవి కేటాయించాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు లింగాల పిచ్చయ్య, గొడుగు శ్రీనివాస్, ఎదరబోయిన సూరయ్య, కొత్తూర్ రమేశ్, ఏ సూరయ్య, దుండి మధుకర్, ఏ సారయ్య, పిడుగు వెంకన్న, గుండా వెంకన్న, అరిగె విసేందర్, వీరభద్రం, అశోక్ ఉన్నారు.

## ప్రభుత్వంపై పోరుకు సిద్ధం కావాలి

నెల్లికుదురు, జూలై 15: ఎన్నికల హామీలు నెరవేర్చకుండా జాప్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై దశల వారీ పోరుకు సిద్ధం కావాలని సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథా తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. సోమవారం ఉద్యమ కార్యాచరణ కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇళ్లు లేని వారికి స్థలం ఇచ్చి గృహ నిర్మాణం చేపట్టాలని, రైతుల రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 22న తహసీల్దార్ కార్యాలయాలు, 29న కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాకు పార్టీ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఇరుగు అనిల్, మల్లయ్య, వెంకన్న, రాములు, సైదులు, వెంకటయ్య పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న వీరన్న, నాయకులు



డోర్నకల్‌లో డీపీవో ప్రేమ్‌కుమార్‌ను సన్మానిస్తున్న మజ్దూర్ యూనియన్ సభ్యులు

## డోర్నకల్ రైల్వే ఇనిస్టిట్యూట్ అభివృద్ధి చేయాలి

డోర్నకల్, జూలై 15: డోర్నకల్ రైల్వే ఇనిస్టిట్యూట్‌ను అభివృద్ధి చేయాలని కోరుతూ మజ్దూర్ యూనియన్ బ్రాంచ్ సెక్రటరీ అంజియాదవ్, చైర్మన్ చరణ్‌నాయక్, యూత్ కోఆర్డినేటర్ రమేశ్‌నాయక్ సోమవారం డీపీవో ప్రేమ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. డోర్నకల్ పర్యటనకు వచ్చిన సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ప్రేమ్‌కుమార్‌ను మజ్దూర్ యూనియన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రైల్వే కల్యాణ మండపంలో వసతులు కల్పించాలని, ఇండోర్ స్టేడియంలో ఆట వస్తువులు, పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు ఏర్పాటు చేయాలన్నారు. మజ్దూర్ యూనియన్ సభ్యులు రమేశ్‌బాబు, శ్రీనివాస్, స్వామి, లక్ష్మణ్ ఉన్నారు.

## విద్యార్థులకు టీషర్టులు, బెల్టుల అందజేత

కేసముద్రం,జూలై 15: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు హెచ్‌ఎం కళ్లెం వీరారెడ్డి రూ.40వేల విలువ చేసే టీషర్ట్స్, టై, బెల్టులు అందించడం అభినందనీయమని కల్వల కాంప్లెక్స్ హెచ్‌ఎం బండారు నరేందర్ అన్నారు. కల్వల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు హెచ్‌ఎం సొంత ఖర్చులతో టీషర్టులు, టై, బెల్టులను సోమవారం అందించారు. కార్యక్రమానికి హాజరైన కాంప్లెక్స్ హెచ్‌ఎం నరేందర్ మాట్లాడారు. పాఠశాల చైర్మన్ మౌనిక, ఉపాధ్యాయులు గనె యాదగిరి, గోపి, సుమలత, స్వరూప, హరికృష్ణ, కృష్ణ, శ్రీదేవి, మోహనకృష్ణ ఉన్నారు.

## ‘పది’లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

నర్సింహులపేట, జూలై 15: పదో తరగతి విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఎంఈవో గుగులోత్ రాము అన్నారు. సోమవారం నర్సింహులపేటలోలని కేజీబీవీ బాలికల పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం మొక్కలు నాటి, రికార్డులను పరిశీలించి మాట్లాడారు. ఎస్‌వో స్వప్న, ఉపాధ్యాయులు ఉన్నారు.



మొక్క నాటుతున్న ఎంఈవో రాము, విద్యార్థులు



చెరువు పంట కాల్వ పూడికతీత పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

# పెద్దచెరువు పూడికతీత పనులు ప్రారంభం

**పాల్గొన్న ఇల్లెందు ఎమ్మెల్యే కనకయ్య**

గార్ల, జూలై 15: గార్ల పెద్దచెరువు పంటకాల్వ పూడికతీత పనులను సోమవారం ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించి మాట్లాడారు. రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, త్వరలోనే రూ.2లక్షల రుణ మాఫీ కానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మాజీ ఎంపీపీ బట్టు నాగరాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల నాగరాజు, గుండా వెంకటరెడ్డి, కట్టా శ్రీనివాస్, భూక్యా నాగేశ్వరరావు, బిచ్చా, ఇరిగేషన్ ఏఈ వంశీ, ఎంఆర్‌వో రవీందర్ పాల్గొన్నారు.

**ప్రభుత్వ కళాశాల ప్రహరీ నిర్మించాలి**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ నిర్మించాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేశ్ సోమవారం ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతిపత్రం అందజేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు హాస్టల్ వసతి సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, హాస్టల్ ఏర్పాటు చేయాలని కోరారు.